# గోదావరి ఘోషాద

గోదావరి గట్టుమీద జట్కా నడుస్తోంది. రాత్రి పన్నెండు గంటలు దాటింది. వరదల గోదావరి హోరున రొదతో భీభత్సంగా ఉరుముతోంది. దుబ్బుగడ్డి, ఈలచెట్లు గాలిలో కనరాని దెయ్యాల్లా మసక మసకగా ఊగుతున్నట్లు కనిపిస్తున్నాయి. కెవ్వుమని కేక వినిపించింది. జట్కా నడిపే రామయ్య ఒక్కనిమిషం ఆపాడు బండి. ఎవరిదో స్త్రీ అరుపు. కనుచూపు మేరలో ఎవరి అలికిడి కనిపించలేదు. కేక మళ్లీ వినిపించలేదు. మనోభ్రమ అనుకున్నాడు రామయ్య.



తోలుకర్ర ఛళుక్కుమంది. గుఱ్ఱం నడక వేగం హెచ్చింది.

ఆ ఊరు డాక్టరుగారు అయిదు మైళ్ల దూరంలో వున్న తన చెల్లెలు యింటికి వెళ్లవలసి వచ్చింది. అటక మీంచి క్రింద పడగా చెల్లెలు కాలు విరిగిం దని విన్న డాక్టరుగారు చికిత్స చెయ్యా అని బయలుదేరారు. డాక్టరు గారి బండిగుఱ్ఱం కాలుకుంటితో నడవ లేక పోయింది. రామయ్యకు తప్పని సరి అయింది బండికట్టడం.

ఎనిమిది గంటలకు బయలుదేరిన రామయ్య తిరిగి డాక్టరుగారితో పది గంటలలోగా యింటికి చేరుకోగల ననుకున్నాడు. వస్తానన్న డాక్టరుగారు చెల్లెలు బలవంతంవల్ల అక్కడే ఉండి పోయారు. డాక్టరుగారికోసం ఆగి ఆగి చివరకు ఆయన అనుమతితో ఇంటికి ఒంటరిగా బయలుదేరాడు రామయ్య.

అటకమీద గిన్నెలు సర్దుతూంటే ఎవరో పీక పిసికినంత బాధ కలిగి, కళ్లు తిరిగి డాక్టరుగారి చెల్లెలు క్రింద పడిం దని తెలిసింది అక్కడ. ఆమె ఉన్న యింట్లో ఏదో ఆడదెయ్యం వుం దని ఆ గ్రామంలో పుకారు. రాత్రి పది గంటలు దాటాక గోదావరి గట్టుమీద జనం కనపడరు. దుబ్బుల్లో కొరివి దెయ్యా లున్నాయనీ, అవి మోసం చేస్తాయనీ, అల్లా మోసం చేసిన కథలు ఎన్నో ప్రచారంలో ఉన్నాయి ఊళ్లో. వెంకన్న తట్ట లాక్కుని పారిపోయిం దనీ, కరణంగారి లాల్చీ చింపివేసిందనీ, మునసబును కౌగిలించుకుంటే పది రోజులు మంచం పట్టాడనీ, అప్ప లమ్మను పట్టుకుని అయిదు రోజులు వేధించిందనీ, ఆ గోదావరి గట్టుమీద విహారం చేసే ఒక ఆడ దెయ్యం గురించి ఎన్నో పిట్టకథలు జనం చెప్పు కోడం రామయ్యకు బాగా తెలుసు.

ఆ అర్ధరాత్రి స్త్రీ కేక వినపడ డంలో రామయ్యకు ఆ కథ లన్నీ జ్ఞప్తికి వచ్చాయి. ఒళ్ళు గగుర్పొడి చింది. భయం తెలియని మనిషి, కొంచెం వణికి సర్దుకున్నాడు.

జట్కా టకటక నడుస్తోంది గతు కుల గోదావారి రోడ్డుమీద. నక్కల కూతలు దూరాన వినవస్తున్నాయి.

హఠాత్తుగా జట్కాబండి మీద వెనకనుంచి రెండు రాళ్లు పడ్డాయి. రామయ్యకు కొంచెం కంగారు కలి గింది. గట్టిగా అరిచాడు. 'ఎవ రది?' అని. మళ్లీ ధ్వనిలేదు! రాయి పడలేదు, తిరిగి, జట్కా కదిలింది మెల్లిగా.

ఎవరో స్త్రీ మూల్గు—దారిప్రక్కన ఉన్నట్లు— జట్కా రామయ్యకు సందే

పోతుకూచి సాంబశివరావు

హం కలిగింది. ఊళ్ళో ప్రచారంలో ఉన్న దెయ్యపు కథ తనకూ జరుగుతోందని నమ్మాడు. అయినా నిజం తెలుసుకోవా లనుకున్నాడు.

స్త్రీ మూల్గు ఎక్కువైంది. గట్టు దిగువ దుబ్బుగడ్డిల్లోంచి కొరివిదీపాలు చిన్నగా కదులుతున్నాయి. కీచురాళ్లు కూస్తున్నాయి. గోదావరి గాలి హోరు పెరిగింది.

రామయ్య జట్కా దిగి ఇటు అటు చూశాడు ధైర్యంగా. ఎవరూ జాడ కనిపించలేదు. నిజంగా యిది విపరీతంగానే వుం దనుకున్నాడు. ఎన్నో కథలు వినడం తప్ప, తాను దెయ్యాన్నెప్పుడూ చూడలేదు. అతనికి దెయ్యాన్ని చూడా లనిపించింది. ఏవో అడుగుల చప్పుడు !! కాని ఏమీ కనపడలేదు రామయ్యకు.

జట్కా మళ్లీ కదిలింది, రామయ్య ఆలోచనల్లో ! 'ఏయ్' జట్కా! వెనక నుంచి స్త్రీ కేక. రామయ్య ఆశ్చర్యపోయాడు. జట్కా ఆపాడు. ఎవరో ఆమె ! తెల్లటి చీరలో ఆ నిశిరాత్రి కదులుతున్న నునుమబ్బులా ఉంది.

'బండి కడతావా?' అడిగింది ఆమె.

'ఎక్కడికి' భయంగానే అన్నాడు రామయ్య.

'నేను చెబుతాగా !' ఆమె ఎక్కి కూర్చుంది బండిలో.

ఆమెవైపు తేరిపార చూశాడు రామయ్య. తలంటి పోసుకున్నట్లు జుట్టు వేలాడుతోంది వెనకాల. సబ్బుతో రుద్దుకున్న ముఖంపైన కుంకుమరేఖ మెరుస్తోంది. ఆమె నవ్వింది. ఆ నవ్వు అతనికి ఎంతో ఆకర్షణ కలిగించింది. రామయ్య భయంగానే నవ్వాడు.

'పోనీయ్ !' ఆమె మళ్లీ నవ్వింది.

జట్కా కదిలింది.

ఆమె వెనుక నుంచి రామయ్య వీపుమీద నిమిరినట్లయింది. ఏదో బరువైన చెయ్యి పడింది అతని శరీరం మీద. గుఱ్ఱం మెల్లిగా నడుస్తోంది, జట్కాలో ఏదో వింత బరువున్నట్లు. గోదావరి గట్టుక్రింది దుబ్బుగడ్డిలో కొరివిదీపాలు తన జట్కాతోసహా కదులుతున్నట్లున్నాయి. రామయ్యకు పరిస్థితి చాలా వింతగా తోచింది.

దుబ్బుల ప్రక్కనుంచి గాడిద అరుపు వినిపించింది. ఆ అరుపుకు భయపడినట్లు బండిలోని స్త్రీ రామయ్యని హఠాత్తుగా పట్టుకుని కెవ్వున కేక వేసింది. ఆ కేక మునుపు విన్న స్త్రీ కేకలాగే వుంది. రామయ్య అనుమానం పెరిగింది. ఆమె తన్ను పట్టుకున్నప్పుడు మామూలు మానవ శరీరం ముట్టుకున్నట్లే ఉంది.

ఆమె మెల్లిగా సర్దుకుని మామూలుగా కూర్చుంది బండిలో. తన్ను




క్షమించమన్నట్లు రామయ్య వైపు చూసింది ఆమె. ఆమెతో ఏ సంభాషణ కదిపితే ఏం ప్రమాదమో అన్నట్లు రామయ్య మెల్లిగా బండి నడిపిస్తున్నాడు.

ఊరు మొగ చేరాడు రామయ్య. జట్కా బండి ఆపమంది. గోదావరి గట్టు ప్రక్కనే ఉన్న అమ్మవారి ఆలయంవైపు నడిచింది ఆమె. రామయ్య చేతిలో రూపాయి నాణెం పెట్టింది ఆమె. అది గట్టిగా పట్టుకుని జాగ్రత్తగా చూశాడు ఆ రాత్రి చీకటి వెలుగులో. అది నాణెమే అనే నిర్ధారణకు ఒక విధంగా వచ్చాడు రామయ్య.

కొరివి దెయ్యాలు మనుష్యులకు ఏమైనా యిస్తే, అవి తాత్కాలికంగా ఆ రూపంలో ఉన్నా, త్వరలో ఆ వస్తువులు మాయమైపోతాయని రామయ్య చాలాసార్లు విన్నాడు. రూపాయి జేబులో వేసుకుని పదిలంగా పట్టుకూర్చున్నాడు.

బండి హఠాత్తుగా గట్టిగా కుదిపింది. కంగారుపడ్డాడు రామయ్య. జారిన తలపాగా ఒంగి తీసుకుని సర్దుకున్నాడు. రోడ్డుమీద పెద్ద గొయ్యిలోంచి బండి నడిచింది. అందుకే అంత కుదుపు అని, సర్దుకున్నాడు. డాక్టరు గారితో ఆయన చెల్లెలు ఊరు వెళ్లే ముందు రోడ్డుమీద లేని అంత గతుకు గొయ్యి ఎక్కడనుంచి వచ్చిందని అను



ఏయ్ ! నేను ఎన్నాళ్లనుంచో చూస్తున్నా రోజూ మా ఇంటికే వస్తావేం? ఇంక పక్కని ఏమీ ఇళ్లు లేనట్టు?
లేకేం? నా ఆరోగ్యానికి సరిపడే తిండి ఏది అయితే అదే తినమని డాక్టరు చెప్పాడండీ!

మానపడ్డాడు రామయ్య. వీధికుక్కలు జోరుగా మొరుగుతున్నాయి. మెల్లిగా యిల్లుచేరుకున్నాడు రామయ్య. ఒంటిగంట దాటింది. గుఱ్ఱాన్ని విప్పి, దొడ్లో కట్టి, బండిని దూరంగా వదిలి ఇంట్లో దూరాడు. భార్య ఆలస్యంగా వచ్చావేమని పరామర్శ చేసింది.

చొక్కా విప్పుకుంటూ జేబు తడిమాడు. రూపాయి కనపడలేదు. రామయ్య ధైర్యం సగం సడలిపోయింది. భార్యని పిల్చి తన ప్రయాణం కథ చెప్పాడు. 'అమ్మ బాబోయి' 'అది నిజంగా దెయ్యమే !' అంటూ

దిష్టి తీసిపారేసి ఆ వూరి అమ్మవారి కుంకం రామయ్య నుదుటిన పెట్టింది.

అలసిపోయిన రామయ్య కొద్దిగా భోజనం చేసి పడుకున్నాడు. కాని రామయ్యకు నిద్దర పట్టలేదు. జేబులో రూపాయి లేకపోవడం నిజంగా తన బండి ఎక్కిన మనిషి దెయ్యమే అని ఋజువు చేస్తోంది. వింతగా అర్థరాత్రి అమ్మవారి గుడివైపు, భయంకరమైన గోదావరి వరదల గట్టువైపు నడిచి పోయిన ఆమె తప్పక దయ్యమే అని పించింది రామయ్యకు. స్త్రీ కేక, కొరివిదీపాల నడక, అతని అనుమానా లను మరీ బలవత్తరం చేశాయి. రాత్రి అంతా పీడకలలు. బండి ఎక్కిన ఆమె బరువైన శరీరం తాకిడీ—శరీరం గగు ర్పాట్లు-ఏమిటో మత్తుకలిగి తన శరీరం మీద పెద్ద బరు వున్నట్లు భ్రమపడ్డాడు రామయ్య. అదే క్షణంలో కలలోంచి అరిచినట్లు గట్టిగా అరిచేశాడు. నిజంగా దెయ్యాన్ని చూశా నని నిశ్చయించు కున్నాడు రామయ్య.

నిద్రపట్టని రాత్రి బరువుగా నడి చింది రామయ్యకు. ఒళ్లు నొప్పులు చేసింది. కండ్లు మండసాగాయి. సాయంత్రం కాగానే రామయ్యకు జ్వరం వచ్చింది.

రామయ్య భార్యకు భయం వేసింది. సాయంత్రం అమ్మవారి గుడికి పోయి మొక్కుకుంది, భర్త జ్వరం నయం చెయ్యమని. అతని భయం పోయేలా దీవించ మని కుంకం తీసుకువెళ్ళింది, రామయ్య భార్య.

ఊరిలో వదంతి బయలుదేరింది. రామయ్యకు నిన్న రాత్రి ఆడదెయ్యం కనిపించిం దనీ అతనికి జ్వరం వచ్చిం దనీ. రామయ్య తన్ను చూడ్డానికి వచ్చిన స్నేహితులకు చెప్పిన కథ చిలవలు పలవలై ఊరంతా వ్యాపించి పోయింది.

'దెయ్యం పడితే యిం కేముంది. జ్వరం ఒక విధంగా తగ్గుతుందా ?'

'అర్థరాత్రి ఒక్కడూ గోదావరి గట్టున వెళ్లటానికి ఎంత ధైర్యం కావాలి ?'

'పాపం! ఏమౌతుందో, రామయ్యకు !'

'రామయ్య భార్య అయిదవతనం నిండుగా ఉండాలిగా ?'

ఊరివారి కబుర్లు రామయ్య భార్య చెవిలో పడ్డాయి. మరీ కంగారు పడిం దామె. నాల్గురోజులు గడిచినా జ్వరం తగ్గుముఖం పట్టలేదు. రామయ్య ఏవో పలవరింతలుకూడా మొద లెట్టాడు పరధ్యానంగా.

ఒక ప్రొద్దున రామయ్య భార్య డాక్టరుగా రింటికి పరుగెత్తింది. రామయ్య పరిస్థితి బాగులేదని ఒక సారి చూసిపొమ్మని కోరింది. డాక్టరు గారు వచ్చారు. మరొక ఆమె డాక్టరు




గారితో వచ్చింది, ఆయన మందుల బేగ్ పట్టుకుని. డాక్టరుగారు రామ య్యను పరీక్షించారు. ఆయన వెనకాల ఉన్న ఆమెపై రామయ్య దృష్టి మొదట పడలేదు. మందుల సంచీ అందిమ్మన్నారు డాక్టరుగారు. ఆమె ముందుకు వచ్చింది మందుల సంచీ తోటి.

రామయ్య వెర్రికేక పెట్టాడు. ఆమెను చూసి, 'అదే! అదే!' అన్నాడు, పరధ్యానంగా. పరిస్థితి అప్పటికే విషమించిం దని లోపల విచారపడ్డారు డాక్టరుగారు.

మంచంమీద ఉన్న రామయ్యని చూసి డాక్టరుతో వచ్చిన స్త్రీ ఆశ్చర్య పోయింది. అతన్ని ఎక్కడో చూసి నట్లు అనుమాన పడింది. ఊరిలో తెగప్రాకుతున్న కథ వింది ఆ స్త్రీ. క్లిష్టపరిస్థితి ఏర్పడిం దనిపించింది.

ఒక రోజు డాక్టరుగారు తాపీగా కూర్చుని చుట్ట కాల్చుకుంటుంటే ఆ స్త్రీ వచ్చింది. తనకి వైద్యం తెలుసు ననీ, ఏదైన ఉద్యోగం యిప్పించ మనీ అడిగింది.

ఆడది సహాయంగా ఉంటే తన ప్రాక్టీసు పెరుగుతుం దన్న ఆశ కల్గిన డాక్టరుగారు ఆమెకు చిన్న ఉద్యోగం యిచ్చారు. వసతిసౌకర్యం యిస్తా నన్నా ఆమె వద్దని ప్రక్కఊళ్ళో తన బంధుగుల యింట్లో ఉంటున్నా నని



ఊఁ బాగాచాపు నాలుక ! ఏదీ ఏదీ ! లోపల ఏదో అంటుకుని ఉన్నట్టుందే ! అణాస్టాంపు లాగు ఉందే !

ఓహో ! ఇక్కడుందా ? దానికోసం తెగ వెతుక్కుంటున్నానండీ !

చెప్పింది. డాక్టరుగారు నమ్మారు. ఆమె ప్రతిసాయంత్రం గోదావరి గట్టుమీంచి వెళ్ళిపోయేది.

డాక్టరుగారు రామయ్య పరిస్థితి పరీక్షించి మందు లివ్వడానికి ఆ స్త్రీనే నియోగించారు. రామయ్య ఆమె కని పించగానే పెద్ద కేకలేస్తూ, చెప్ప లేనంత గాభరా చూపించ సాగాడు. ఆమె మౌనంగా మందు యిచ్చి రామయ్యను పరీక్షించి, తక్కిన ఊళ్లో రోగులను చూసి వెళ్ళిపోయేది.

ఆమె మందు లిస్తున్న ప్రక్క ఇళ్ల లోని రోగులు నయమయ్యారు కాని రామయ్య ఆరోగ్యం పూర్తిగా చెడి పోయింది. డాక్టరుగారుకూడా వచ్చి చూసి యింక బ్రతక డని పెదిమ విరి

చేశారు. అతనిలో ఏదో విపరీతమైన భయమే కాని, నిజమైన రోగం లేదంటారు డాక్టరుగారు. బహుశా నిజంగా దెయ్యం పట్టిందనే అన్నారు ఊరంతా.

రామయ్య భార్య అఖరి ప్రయత్నంగా ప్రక్కఊరి భూతవైద్యుని పిలిపించింది. అతను వేపకొమ్మలతో రామయ్యను హూనం చేశాడు. ఆ దెబ్బలకు రామయ్య పూర్తిగా కొయ్యబారి మూర్ఛపోయాడు.

కొద్దిసేపటికి తేరుకున్నాడు రామయ్య. చాలా తెలివిగా మాట్లాడాడు. తనకు వైద్యం చెయ్యడానికి వచ్చే స్త్రీ దెయ్యం అని అరిచాడు. కాని తాను చనిపోతున్నానని నిశ్చింతగా చెప్పాడు. ఊరంతా జాగ్రత్త! అని హెచ్చరిక చేస్తూ రామయ్య ఒక సాయంత్రం చనిపోయాడు.

ఊరిలో పెద్ద గందరగోళం బయలుదేరింది. ఆరోజు సాయంత్రమే డాక్టరుగారి ఆసుపత్రి వదిలి గోదావరి గట్టువైపు నడిచిపోయిన ఆ స్త్రీ మళ్లీ ఆ ఊళ్ళోకి రాలేదు. డాక్టరుగారివద్ద పని చెయ్యలేదు.

రామయ్యని పొట్టబెట్టుకోడానికి వచ్చిన దొంగదెయ్యం అన్నారంతా ఆమెను.

అమ్మవారి గుడివెనకాల దుబ్బుల్లో ఒక మూల రామయ్య చనిపోయిన రాత్రి ఆమె తల విరగపోసుకుని ఏడుస్తూ కనిపించింది ఒక ఆసామికి. రామయ్యను దహనం చెయ్యడానికి గోదావరి దుబ్బుగడ్డి స్మశానంవైపు వచ్చిన గ్రామీణపెద్దలంతా ఆ ఆసామీ మాట విని ఆశ్చర్యపోయారు. అటువైపు వెళ్ళారు చూడాలని.

నిజంగా. ఆమే. వారివైపు వెన్కకి చూస్తూ పరుగెత్తి దుబ్బుగడ్డి మధ్య చీకట్లో ఎక్కడో కలిసిపోయింది.

ఊరంతా నిశ్చయించింది, రామయ్యను ఆ ఆడదెయ్యం చంపేసిందని.

ఆమె రెండు గంటలదాకా రాత్రి ఏడ్చింది. రామయ్య కాష్టం ఎర్రగా మండుతోంది, దూరంగా కొఱివి దెయ్యంలా. ఆమెకు ఆ పరిస్థితి చాలా విచిత్రంగా ఉంది.

ఎందుకు ఈ వూరు వచ్చినట్టు? ఏమైనట్టు?

ఎదురుగా వరదల గోదావరి భయంకరంగా గర్జిస్తూ పరవళ్లు త్రొక్కుతోంది.


వెంకటరెడ్డి కొడుకు బసివిరెడ్డి డాక్టరుగారి చెల్లెలుఊళ్లోనే వుంటాడు. ఆ స్త్రీ, బసివిరెడ్డి యం. బి. బి. యస్., చదివే రోజుల్లో స్నేహం పెంచుకున్నాడు. ప్రేమించుకున్నారు. బసివిరెడ్డి ఆమెను దగా చేయ ప్రయత్నించాడు. ఆమె యిల్లు విడిచి తెగించి బసివిరెడ్డిఊరు వచ్చి కాపురం పెట్టింది. బసివిరెడ్డి భయపడ్డాడు; ఊరులో తన



విషయం పొక్కనీయవద్దనీ, తండ్రికి తెలిస్తే తెగనరుకుతాడనీ అతని భయం. ఒప్పుకుందామె. తన్ను కలుసుకోమని అభ్యర్థించింది. అమ్మవారి అలయం వెనుక రాత్రి పన్నెండు గంటలకు ఇద్దరూ కలుసుకుందామనుకున్నారు. ఆమె ఆ రాత్రి బయలుదేరింది నిర్భయంగా. దారిలో ముల్లు గుచ్చుకుంది. కేకపెట్టింది కెవ్వుమని; బాధ మెల్లిగా ఎక్కువవుతూంటే మూల్గుతూ నడిచింది. నక్కలు మీదకు వచ్చినట్లు అరుస్తూంటే, రాళ్లు విసిరింది వాటిపైన. ముందు పోతున్న జట్కా పట్టుకోవాలని గబగబా పరుగుతో వెన్నంటింది జట్కాను. ఆ మెలికలు తిరిగిన గతుకులతో రోడ్డుమీద బసివిరెడ్డిని కల్సుకోడానికి అప్పటికే ఆలస్యమైందని.

అమ్మవారి అలయం వెనుక బసివిరెడ్డి కల్సుకున్నాడు. తియ్యగా మాట్లాడాడు. పెళ్లి చేసుకుంటాను కాని తన బ్రతుకు అల్లరి చెయ్యవద్దన్నాడు. ఆమెకు కొంతతృప్తికల్గింది. అవకాశంకోసం ఎదురుచూస్తూ డాక్టరు వద్ద తాత్కాలికంగా ఉద్యోగంలో చేరింది.

బసివిరెడ్డి ఒకరోజు హఠాత్తుగా తనకి తెలియకుండా ఊరు విడిచి వెళ్లిపోయాడు. అమెరికా చదువుకు వెళ్లాడనీ, బహుశా అయిదేండ్లదాకా



ఏయ్! నీకు ఎన్నిసార్లు చెప్పాను తల ఇలా ముందుకు ఊపితే రమ్మని?

నేనూ చెప్పాను సార్ తల పక్కకి ఊపితే రానూ అని!

---

రాడనీ ఊరిలోని వదంతి. ఆమె నిరాశతో మూల్గింది. బ్రతుకు దుర్భరమనిపించింది. రామయ్య చనిపోయిన ఆ సాయంత్రం తన జీవితాంతం చూడాలనుకుంది. ఆసుపత్రి వదలి అమ్మవారి గుడికి దూరంగా దుబ్బుల గడ్డిలో మనసార ఏడ్చింది.

రామయ్య కాష్టం మంటలు తగ్గాయి. నిప్పు దూరంగా కణకణమండుతోంది. అతను చనిపోవడం అమెకు చాలా బాధ కలిగించింది. తన గాథ చెప్పుకోలేని పరిస్థితిలో రామయ్య తన వల్ల మరణం పొందాడు. ఆమెకు జాలి కలిగింది.

దూరంగా దుబ్బుగడ్డి ప్రక్కనే ఏదో పొదల్లో అలికిడి వినిపించింది.

ఆమె నిర్భయంగా లేచి నిలబడింది. రామయ్య ఎదురుగా స్పష్టంగా కనిపించినట్లయింది. దెయ్యాల మీద నమ్మకంలేని ఆమెకు, జీవితం మీద రోత కలిగిన ఆమెకు రామయ్య స్వరూపం ఏమీ చీకాకు కలిగించలేదు.

కాని మౌనంగా తనవైపు కదులుతూ వస్తున్న రామయ్య స్వరూపం, తప్పించుకోవాలని వెనుకకు అడుగులు వేసింది ఆత్రంగా ఆమె.

అడుగులు జారాయి. గోదావరి గట్టు ఎర్రరాళ్ల మీదనుంచి దొర్లిపోయింది ఆమె. గోదావరి వరదల నీరులో ఆమె తేలుతూ రామయ్య స్వరూపానికి దూరంగా పోయింది.

డాక్టరుగారి వద్ద ఆమె కనిపించకపోవడం, రామయ్య మరణించడం, తర్వాత రామయ్య గుఱ్ఱంకూడా చనిపోవడం ఆ ఊళ్ళో పెద్ద కథగా వ్యాపించింది. ఆమె నిజంగా దెయ్యమేనని, రామయ్యని చంపడానికి వచ్చిందని అంతా నిట్టూర్చారు. రామయ్య తన గుఱ్ఱాన్ని వెంట బెట్టుకు పోయాడన్నారు.

కాలం గమనంలో ఆ వూళ్ళో అందరూ అనుకోసాగారు. గోదావరి గట్టుమీద రాత్రి పన్నెండు గంటలకు ఎవరైనా వెడితే ప్రమాదమనీ, ఆమే, రామయ్యా జట్కాబండిలో విహారం చేస్తున్నారనీ. ఆ కథ చెప్పే గ్రామీణులు అంటారు పన్నెండున్నర గంటలకు నిజంగా జట్కా టకటక శబ్దం గోదావరిగట్టుమీద ప్రతిధ్వనిస్తుందని.

ఈ కథకు వాతావరణంకూడా సహకరిస్తోంది.

గోదావరి తరంగాల రొద, నక్కల కూత, కీచురాళ్ళ మోత ఆ ప్రదేశాన్ని నిజంగా భయంకరంగా చేస్తున్నాయి యిప్పటికీ.



# మంచివాళ్ళు



"వాళ్ళు నిశ్చయంగా చాలా మంచివాళ్ళు," అన్నాను నా భార్యతో ఏకీభవిస్తూ. "బహుశా వాళ్ళ పిల్లలు ముగ్గురూకూడా మామూలు పిల్లలందరికంటె బాగా—"

"ఇద్దరు పిల్లలు!" అన్నది నా భార్య నన్ను సరిదిద్దుతూ.

"ముగ్గురని అతను నాతో అన్నాడు."

"అయ్యోబాబూ, ఇద్దరని ఆమె నాతో చెప్పింది."

"ముగ్గురన్నాడు మరి."

"మీరు మరిచిపోయి ఉంటారు. ఇద్దరేనని ఆమె అన్నట్టు నాకు స్పష్టంగా జ్ఞాపకం— ఒక అబ్బాయి, ఒక అమ్మాయినూ."

"ఏమోమరి, నేను వివరాలు అడగలేదు."

"లేదులెండి, మీరు అపార్థం చేసుకుని ఉంటారు. ఇద్దరే పిల్లలు."

"సరే అయితే," అన్నాను. కాని సరికాదని నాకు తెలుసు. ఆరోజే బ్రూస్టర్ బ్రీడ్ చెప్పాడు. అతనికి ముగ్గురు పిల్లలుట; అతని అత్తగారివద్ద ఉన్నారుట; తానూ భార్యా వేసవి శలవులకు వచ్చారుట.

"ఇద్దరే పిల్లలు. వాళ్ళు అతని పిన్ని జెన్నీవద్ద ఉంటున్నారు," అన్నది నా భార్య.

"తన అత్తగారివద్ద ఉంటున్నారన్నాడే," అన్నాను. ఆమె నాకేసి విడ్డూరంగా చూసింది. మగవాళ్ళకు మతిమరుపైతే కావచ్చుగాని, అత్తగారికీ పిన్నికీ తేడా తెలియకపోవటం జరుగుతుందా?

"ఇంతకూ వాళ్లు మంచివాళ్ళు కారంటారా?"

"ఓ, తప్పకుండానూ. తమ పిల్లల సంగతే వాళ్ళకు అయోమయంగా ఉన్నట్టుంది," అన్నాను.

హెన్రీ కైలర్ బనర్